ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -337 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 25 మార్చి 2026

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

# ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతుల పునరుద్ధరణ

**మంత్రి లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మాంచో ఫెర్రర్**



**ఆర్డీటీకి తొలగిన ప్రధాన అడ్డంకి...**

**ఆర్డీటీకి విదేశీ నిధుల స్వీకరణకు మార్గం సుగమం**

**కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన మంత్రి లోకేశ్**

**మంత్రి లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్డీటీ నిర్వాహకుడు ఫెర్రర్**

**గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న నారా లోకేశ్**

**అమరావతి, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో నిస్వార్థ సేవలు అందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ఎదుర్కొంటున్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. విదేశీ విరాళాల స్వీకరణపై ఉన్న నిబంధనలను సడలించేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంలో **మిగతా 2లో...**




# మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..



**సుప్రీంకోర్టు కీలక తీర్పు**

**ఇతర మతాల్లోకి మారిన వారికి రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని స్పష్టీకరణ**

**ఎస్సీ హోదా హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకే పరిమితమని వెల్లడి**

**మత మార్పిడి చేసుకున్న వారు ఇకపై జనరల్ కేటగిరీ కిందకే వస్తారని తీర్పు**

**ఢిల్లీ మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన వారు క్రైస్తవం, ఇస్లాం వంటి ఇతర మతాల్లోకి మారితే, వారికి రాజ్యాంగబద్ధంగా లభించే కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని సుప్రీంకోర్టు **మిగతా 2లో...**

# శాంతికే మద్దతు

## ట్రంప్ ఫోన్ చేశారు..: మోదీ ట్వీట్

**శాంతి దిశగా చేపట్టే చర్యలకు భారత్ సహకరిస్తుందని చెప్పాను**

**పశ్చిమాసియా పరిస్థితులపై చర్చ జరిపినట్లు వెల్లడి**

**ఉద్రిక్తతలు తగ్గించి, శాంతిని పునరుద్ధరించడానికి భారత్ మద్దతు ఇస్తుందని ప్రకటన**

**హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం ప్రపంచ దేశాలకు అవసరమన్న మోదీ**

**ఢిల్లీ మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** హర్మూజ్ జలసంధిని తెరిచి సురక్షితంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం ప్రపంచం మొత్తానికి అత్యవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనకు ఫోన్ చేసి సంభాషించినట్లు వెల్లడించారు. పశ్చిమాసియాలో పరిస్థితులపె **మిగతా 2లో...**



# చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ..

**ఏపీలో ఫిల్మ్ సిటీ, షూటింగ్‌లపై కీలక చర్చలు**



**అమరావతి, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేదికగా ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. బాలీవుడ్ దిగ్గజ నటుడు సంజయ్ దత్, తన బృందంతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలోని సీఎం ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశం జరిగింది. సంజయ్ దత్‌తో పాటు గౌరవ్ దూబే, కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వంటి ప్రముఖులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, సంజయ్ దత్ కాసేపు ఏకాంతంగా కూడా మాట్లాడుకున్నారు**మిగతా 2లో...**

# సైన్యంలో మహిళలకు శాశ్వత కమిషన్..



**సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు**

**పురుషులతో సమానంగా హక్కులు :సుప్రీం**

**వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్య**

**ఇక మహిళలకూ ప్రమోషన్లు, పూర్తిస్థాయి పెన్షన్**

**కీలక మార్పులకు నాంది పలకనున్న తీర్పు!**

**ఢిల్లీ మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** భారత సైన్యంలో పనిచేస్తున్న మహిళా అధికారులకు సంబంధించి సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. పురుష అధికారులతో సమానంగా మహిళా అధికారులకు కూడా శాశ్వత కమిషన్ (పర్మనెంట్ కమిషన్) పొందే అర్హత ఉందని స్పష్టం చేసింది. శారీరక సామర్థ్యం **మిగతా 2లో...**

# అమరావతిలో అగ్నిప్రమాదం

**వరుస ప్రమాదాలపై చంద్రబాబు అనుమానం**

**దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని ఆదేశం**

**అమరావతి, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** రాజధాని అమరావతిలో మరోసారి భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం రాత్రి రాయపూడి సమీపంలో ప్రిన్సిపల్ సెక్రటరీల భవనాల వద్ద నిర్మాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. కాంట్రాక్టు సంస్థ మేఘా కంపెనీకి చెందిన ప్లాస్టిక్ పైపుల వద్ద అకస్మాత్తుగా నిప్పులు చెలరేగాయి. దీంతో భారీగా మంటలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న**మిగతా 2లో...**



# జల్ జీవన్ మిషన్ 2.0

**జల్ జీవన్ మిషన్ 2.0 అమలుపై కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న ఏపీ**

**2028 డిసెంబర్ నాటికి ప్రతి ఇంటికి కుళాయి నీరు అందించడమే లక్ష్యం**

**సీఎం చంద్రబాబు చొరవతోనే మిషన్ పొడిగింపు జరిగిందన్న కేంద్రమంత్రి పాటిల్**

**పోలవరం పూర్తికి సహకరించాలని కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**కుళాయిల నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయతీలకు అప్పగింత**

**అమరావతి, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే బృహత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2.0' అమలు కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికి కుళాయి నీరు) లక్ష్యాన్ని సాకారం చేసేలా కేంద్రం, ఏపీ మధ్య ఈ ఒప్పందం జరిగింది**మిగతా 2లో...**



# విద్యుత్ భారమొద్దు

**ఇంధన శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**ప్రజలపై భారం వేయకుండా డిస్కంల అప్పులు తీర్చాలని దిశానిర్దేశం**

**విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.4కు తగ్గించాలని సూచన**

**ఇంధన రంగంలో ఆవిష్కరణల కోసం ప్రత్యేక ఇంక్యుబేషన్ ఫండ్**

**రాష్ట్రంలో ఎనర్జీ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశం**

**అమరావతి, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** ప్రజలపై ఎలాంటి అదనపు భారం మోపకుండా విద్యుత్ సంస్థల (డిస్కంల) రుణాలను తీర్చేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ. 4కు తగ్గించే లక్ష్యంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఇంధన శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో **మిగతా 2లో...**



# 1.80 లక్షల ఖాళీలుంటే 10 వేల పోస్టులేనా



**కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ జాబ్ క్యాలెండర్ ఉంది: షర్మిల**

**ఉగాది జాబ్ క్యాలెండర్‌పై షర్మిల తీవ్ర విమర్శలు**

**ఉద్యోగాల భర్తీపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్**

**గ్రూప్స్ అభ్యర్థుల వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలని విజ్ఞప్తి**

# గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి



**పునర్విభజనపై వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్దాం**

**గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి**

**నిలబడిన ప్రతి చోటా జనసేన జెండా ఎగిరేలా కష్టపడండి**

**నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి**

**వారంలో ఒకరోజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం తప్పనిసరి**

**పార్టీ బలంగా ఉంటేనే ప్రజాప్రతినిధులు బలంగా ఉంటారు**

**పార్టీ నేతలకు జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం**

**విజయవాడ,మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గాల పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఆయన సుమారు మూడు గంటలకు పైగా సమావేశమయ్యారు. **మిగతా 2లో...**

# జల్ జీవన్ మిషన్ 2.0

**మొదటిపేజీ తరువాయి**

. ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హాజరుకాగా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. జల్ జీవన్ మిషన్‌ను 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి సురక్షితమైన, స్థిరమైన తాగునీటిని అందించాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు" అని అన్నారు. ఇదే సమయంలో, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు.

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వర్చువల్‌గా మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జేజేఎం 2.0కు అనుమతి ఇచ్చామని తెలిపారు. "ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై ప్రధాని మోదీతో సంప్రదించారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ఆయన చేసిన ప్రతిపాదనకు ధన్యవాదాలు. మొదటి దశలో 16 కోట్ల గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. మిగిలిన 3 కోట్ల ఇళ్లకు సురక్షిత నీటిని అందించాల్సి ఉంది" అని ఆయన వివరించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు డ్వాక్రా మహిళల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఈ తాజా ఎంఓయూతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో



కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించనుంది. త్వరలోనే ఏపీలోని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం ఏర్పాటు చేసి, ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశించుకుందామని కేంద్ర మంత్రి పాటిల్ తెలిపారు.

జల్ జీవన్ మిషన్ విజయవంతానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని, దీనిని ఏపీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2047 నాటి 'వికసిత భారత్' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు చేరడం అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు.

# గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి

**మొదటిపేజీ తరువాయి**

పార్టీ బలోపేతంపై చర్చించారు. సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై చర్చించారు. నియోజకవర్గాల్లో సమస్యలపై ఆరా తీశారు. కమిటీల ఏర్పాటు విషయంలో పిఠాపురం మోడల్‌ని మిగతా నియోజక వర్గాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కూటమి పార్టీల సయోధ్య విషయంలో దిశానిర్దేశం చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమై పలు ముఖ్య అంశాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితులు, తాజా రాజకీయ పరిణామాలపై సమగ్రంగా చర్చించి నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంలో ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా, వాస్తవిక దృక్పథంతో ప్రజాప్రతినిధులు ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. 2009లో చివరిసారిగా పునర్విభజన జరిగినప్పుడు రాష్ట్రం, దేశంలో చోటు చేసుకున్న అంశాలను ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా, ప్రజాప్రయోజనమే పరమార్థంగా, సహేతుకంగా పునర్విభజన జరిగేలా జనసేన ప్రజా ప్రతినిధులు ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా జనసేన ప్రజాప్రతినిధులు అన్ని వర్గాలకు చేరువలో (రీచ్ అవుట్) ఉంటూ... నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

రాష్ట్ర మంత్రులు,

పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో మంగళవారం విజయవాడలో సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నియోజక వర్గాల పునర్విభజన నిర్ణయం వల్ల రాష్ట్రంలో అసెంబ్లీతోపాటు పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. ఇప్పుడున్న నియోజకవర్గాలను 50 శాతం పెంచాలన్న కేంద్రం నిర్ణయం హర్షణీయం. కేంద్రం నిర్ణయంతో 88 అసెంబ్లీ సీట్లు, 12 వరకు పార్లమెంట్ సీట్లు కొత్తగా పెరుగుతాయి. అంటే కొత్తగా 100 మంది ప్రతినిధులను చట్ట సభలకు పంపించే అవకాశం వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకొని డీలిమిటేషన్ ఎక్కడా దుర్వినియోగం కాకుండా చూసే బాధ్యత మనపై ఉంది. డీలిమిటేషన్ పై జనసేన ఏ విధంగా ముందుకు వెళ్లాలి? ఎటువంటి కార్యాచరణ అవలంబించాలి? అనే అంశాలపై సూచనలు చేయడానికి శాసనసభ్యులతో కూడిన కమిటీ నియమించాలని పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి సూచిస్తున్నాను. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా డీలిమిటేషన్ పై పార్టీ కార్యాచరణ నిర్దేశిరచుకుందాం. కొద్ది నెలల్లో రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు రానున్నాయి. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు పని చేయాలి. క్షేత్రస్థాయిలో కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఏ ఎన్నిక జరిగినా గెలుపే లక్ష్యంగా కష్టపడాలి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అభిలషణీయమైన సంఖ్యలో గెలుపొందడం మన శ్రేణుల పోరాట పటిమకు నిదర్శనం. వచ్చే స్థానిక పోరులో గెలుపే లక్ష్యంగా సిద్ధంగా ఉండాలి. పార్టీ బలంగా ఉంటేనే ప్రజా ప్రతినిధులు బలంగా ఉంటారు. దానిని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి ప్రజా ప్రతినిధులు ముందుండి పని చేయాలి. ఉద్యమి సభ్యత్వం ఎంత అధికంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు ఎన్నికల ముందు వివిధ వర్గాలు ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, రైతులు, కార్మికులు, కర్షకులు, మహిళలను ఏ విధంగా కలిసి ఓట్లను అభ్యర్థించామో... అదే విధంగా, అదే రీతిలో ఇప్పుడు కూడా నిరంతరం వారిని కలిసి వారి కష్టసుఖాలు తెలుసుకోవాలి. కొన్ని అసాధ్యమైన కోరికలు వ్యక్తమైనప్పటికీ సాధ్యాసాధ్యాలను వారి ముందు ఉంచితే వారి మనసులు గెలుచుకోవడం కష్టం కాదు. వారంలో ఏదో ఒక రోజు నియోజకవర్గంలో ఒక ప్రాంతంలో ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టాలి. వాటి పరిష్కారానికి కృషి చేయాలి. దీని కోసం పక్కాగా ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలి. నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికతో దృష్టి పెట్టాలి. వ్యవసాయం, ఉద్యోగ, ఉపాధి, పరిశ్రమలు ఇలా అన్ని రంగాలపై దృష్టి సారించి అన్ని వర్గాల ప్రజలకు దగ్గరవ్వాలి. కులాలు లేకుండా సమాజం నడవదు. ప్రతి కులాన్ని గౌరవిస్తూ ముందుకు వెళ్లాలి. ప్రతి శాసనసభ్యుడు రాజకీయ వాస్తవికతకు దగ్గరగా ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి. ఈరాష్ట్రంలో 8-12 శాతం వరకు యువత ఉన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన మావన వనరులుగా వారిని తీర్చిదిద్దాలి. జెన్ జి ఆలోచనలు అర్థం చేసుకోవాలి. వారిని చేరువ అవ్వడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలి. రాజకీయ కార్యకలాపాలకు కుటుంబ సభ్యులను ఎంత పరిమితి మేరకు అనుమతించాలో ప్రజాప్రతినిధులు ఎవరికి వారు లోతుగా ఆలోచన జరిపి నిర్ణయం తీసుకోవాలి. ఆ నిర్ణయం ప్రజలు హర్షించేలా ఉండాలి. వ్యక్తులు చేసిన పనులు వ్యక్తులకే పరిమితం అవ్వాలి. అంతే తప్ప వాటి ఆధారంగా పార్టీపై ప్రభావం పడకూడదు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా నిధులు సమకూర్చాము. వాటి సద్వినియోగంపై అందరూ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అవి క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువ కావాలి. జల్ జీవన్ మిషన్ 2 .0 కి ఈ రోజు ఎం.ఓ.యూ. చేసుకున్నాము. జల్ జీవన్ నిధులతో ప్రతి ఇంటికీ తాగు నీరు ఇచ్చే లక్ష్యంతో పని చేస్తున్నాము. ప్రతి నియోజకవర్గానికి పీఆర్ ఆర్డీ శాఖలు, ఆర్. డబ్ల్యు.ఎస్. ద్వారా నిధులు అందుతున్నాయి. వాటి ద్వారా చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియచెప్పాల్సిన బాధ్యత మీపైనే ఉంది' అన్నారు.

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... 'సంఖ్యాపరంగా అసెంబ్లీలో జనసేన పార్టీ రెండో స్థానంలో ఉండటం మనందరికీ గర్వ కారణం. స్థానిక సంస్థల ఎన్నికలకు స్థానికంగానే వ్యూహరచన చేసుకోవాలి. డీలిమిటేషన్ లో చేర్పులు, మార్పులు, విభజన ప్రక్రియలు జిల్లా యంత్రాంగం చేతుల్లో కేంద్రీకృతమై ఉంటాయి. గతంలో జరిగిన డీలిమిటేషన్ ప్రక్రియ ఆధారంగా ఈ మాటలు చెబుతున్నాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి చోట గెలిచి నూటికి నూరు శాతం ఫలితాలు రాబట్టుకోవాలి అని కోరారు. లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది. 3 గంటల సేపు కొనసాగిన ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ తరువాత గ్రూపులుగా, విడివిడిగా అందరి సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సమావేశంలో అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చిన క్రమంలో ముఖ్యమైన అంశాల మీద అధ్యయనానికి పార్టీకి, సలహాలు, సూచనలు ఇవ్వడానికి ప్రజాప్రతినిధులతో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీకి సూచించారు. చర్చించిన అంశాలు ప్రజలు,

# అమరావతిలో అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

పోలీసులు వెంటనే ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలను సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా అమరావతిలో ఇటీవల కూడా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ నెల 11న ఎల్ అండ్ టీకి చెందిన ప్లాస్టిక్ పైపులు తగలబడటంతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. రాజధాని అమరావతిలోని ప్రాంతం రాయపూడిలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో మంగళవారం సమీక్ష చేశారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద మెగా సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు రాత్రి దగ్ధమైన ఘటనపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రాజధాని ప్రాంతంలో తరుచూ అగ్రిప్రమాదాలు జరగడంపై సీఎం అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రమాదమా, కుట్రకోణం ఉందా అనే విషయంలో సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మూడు ఘటనల్లో వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన నిర్మాణ సామాగ్రి దగ్ధమైందని తెలిపారు. రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న అఖిల భారత సర్వీస్ అధికారుల టవర్ల సమీపంలో పైపులు కాలిపోయాయి. ఇది ప్రమాదమా...?, కుట్రకోణమా అనే దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల వెలగపూడి సమీపంలో సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కొందరు ఉద్దేశపూర్వకంగా పైవులకు నిప్పు పెట్టినట్లు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అలాగే మెగా సంస్థకు చెందిన పైపులకు కొందరు ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టారా అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేపట్టారు.



# చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ..

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రంలో సినిమా రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు సంజయ్ దత్ ముఖ్యమంత్రికి వివరించారు.

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ సిటీ నిర్మాణానికి ఉన్న అవకాశాలను సీఎం వివరించారు. విశాఖపట్నం లాంటి నగరాల్లో బాలీవుడ్ సినిమాల షూటింగ్‌లకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సింగిల్ విండో క్లియరెన్స్ విధానంపై సీఎం క్లారిటీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాలను సంజయ్ దత్ బృందం ఆసక్తిగా అడిగి తెలుసుకుంది. కేవలం నటుడిగానే కాకుండా, చిత్ర నిర్మాణ రంగంలో కూడా అనుభవం ఉన్న సంజయ్ దత్ బృందాన్ని ఏపీలో స్టూడియోలు లేదా పోస్ట్ ప్రొడక్షన్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు.

సినిమా షూటింగ్‌లకు ఏపీని కేంద్రంగా చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఉన్న అవకాశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఫిలిం స్టూడియోలు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా ప్రణాళికలు ఉన్నామని సంజయ్ దత్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తద్వారా సినిమా, వినోద రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి సంజయ్ దత్‌ను కోరారు.



# మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

**మొదటిపేజీ తరువాయి**

మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. మత మార్పిడి తర్వాత కూడా పాత కుల హోదాను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్సీ హోదా అనేది కేవలం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలకు చెందిన వారికే వర్తిస్తుందని ధర్మాసనం గుర్తు చేసింది. చారిత్రకంగా ఎదుర్కొన్న సామాజిక వెనుకబాటుతనం, అంటరానితనం వంటి తీవ్రమైన వివక్ష ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఒక వ్యక్తి వేరే మతంలోకి మారినప్పుడు, అతను ఆ మతంలోని సామాజిక నిర్మాణంలోకి వెళతాడని, పాత కులంతో ముడిపడిన వివక్షకు గురయ్యే అవకాశం ఉండదని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు నేపథ్యంలో, ఇకపై మత మార్పిడి చేసుకున్న ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో జనరల్ కేటగిరీ కిందనే పరిగణించబడతారు. వారికి ప్రత్యేక రిజర్వేషన్ ప్రయోజనాలు లభించవు. చట్ట ప్రకారం మతం మారడం అంటే, ఆ వ్యక్తి తన పూర్వపు కుల మూలాలను వదులుకున్నట్లేనని కోర్టు తేల్చి చెప్పింది. ఈ తీర్పు రిజర్వేషన్ల అమలుపై భవిష్యత్తులో గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనివల్ల రిజర్వేషన్ల దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని కొందరు భావిస్తుండగా, మతం మారినంత మాత్రాన వ్యక్తుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో మార్పు రాదని, వారికి రిజర్వేషన్లు కొనసాగించాలనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

# ఆర్డీటీకి తొలగిన అడ్డంకులు..

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో, ఆర్డీటీ నిర్వాహకుడు మాంచో ఫెర్రర్ మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ, ఇది కేవలం ఆర్డీటీ సంస్థ తరఫున చెబుతున్న ధన్యవాదాలు కాదని, లక్షలాది మంది పేద ప్రజలు అందిస్తున్న ఆశీస్సులని అభివర్ణించారు. దీనికి లోకేశ్ బదులిస్తూ.. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఆర్డీటీ దశాబ్దాలుగా అందిస్తున్న సేవలతో పోలిస్తే తాను చేసిన సహాయం చాలా చిన్నదని వినమ్రంగా వ్యాఖ్యానించారు.

విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఖీజ=ూ) కింద కేంద్ర ప్రభుత్వం గతంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి వచ్చే నిధులపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వుల కారణంగా, తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మందికి అండగా నిలుస్తున్న ఆర్డీటీకి కూడా విదేశీ నిధుల ప్రవాహం నిలిచిపోయింది. దీంతో సంస్థ కార్యకలాపాలు కొనసాగించడం కష్టతరంగా మారింది. ఈ సమస్యను ఆర్డీటీ నిర్వాహకులు గతంలోనే మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో, "లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సంస్థ సేవలు నిరంతరాయంగా కొనసాగేలా పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తాం" అని లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ఆయన కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలతో సంప్రదింపులు జరిపి ఈ సున్నితమైన సమస్యకు పరిష్కారం కనుగొన్నారు.

మంత్రి లోకేశ్ చొరవతో ఆర్డీటీకి విదేశీ నిధులు స్వీకరించేందుకు మార్గం సుగమమైంది. దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు కూడా వెలువడినట్లు సమాచారం. దీంతో అన్నార్తులు, నిరుపేద విద్యార్థులు, రోగులకు ఆర్డీటీ అందిస్తున్న సేవలు ఇకపై ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగనున్నాయి.

# శాంతికే మద్దతు

**మొదటిపేజీ తరువాయి**

ఉపయోగకరమైన రీతిలో తమ మధ్య చర్చ జరిగిందని తెలిపారు. ఈ అంశంపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించి, శాంతిని పునరుద్ధరించడానికి భారతదేశం మద్దతు ఇస్తుందని ట్రంప్‌కు చెప్పినట్లు పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, రక్షణ కల్పించడం ప్రపంచ దేశాలకు అత్యవసరమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. శాంతి, సుస్థిరం దిశగా చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ అండగా నిలుస్తుందని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య గత 24 రోజులుగా జరుగుతున్న యుద్ధానికి, ట్రంప్ నిన్న తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పాటు ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌తో తదుపరి చర్చల ఫలితాలను బట్టి నిర్ణయం ఉంటుందని అన్నారు. యుద్ధానికి తాత్కాలికంగా విరామం ప్రకటించిన మరుసటి రోజే ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ కాల్ చేయడం గమనార్హం.

## 1.80 లక్షల ఖాళీలుంటే 10 వేల పోస్టులేనా

**మొదటిపేజీ తరువాయి**

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ క్యాలెండర్ ఉందని, ఇది యువతను మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిరాశపరిచారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.80 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, కేవలం 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం యువతకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్ చూసి అంతా తుస్సుమనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వాస్తవ ఖాళీలు ఎన్ని, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతోపాటు, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# సైన్యంలో మహిళలకు శాశ్వత కమిషన్.

**మొదటిపేజీ తరువాయి**

లేదా ఇతర సామాజిక కారణాలను చూపి వారికి ఈ అవకాశాన్ని నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని తేల్చి చెప్పింది. ఈ తీర్పుతో షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ద్వారా సైన్యంలో చేరిన మహిళా అధికారులు కూడా పదవీ విరమణ వయసు వరకు సర్వీసులో కొనసాగేందుకు మార్గం సుగమమైంది. దీనివల్ల వారు పురుష సహోద్యోగులతో సమానంగా పదోన్నతులు, పెన్షన్, ఇతర ఆర్థిక ప్రయోజనాలను అందుకుంటారు. సైన్యంలో లింగ వివక్షను రూపుమాపాల్సిన అవసరం ఉందని, మహిళల నైపుణ్యాన్ని, దేశ సేవలో వారి అంకితభావాన్ని గుర్తించాలని న్యాయస్థానం ప్రభుత్వానికి సూచించింది. ఈ నిర్ణయంపై రక్షణ రంగ నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిపాలన నుంచి క్షేత్రస్థాయి విధుల వరకు మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నారని, ఈ తీర్పు భవిష్యత్తులో మరింత మంది మహిళలు సైన్యంలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు భారత రక్షణ దళాల్లో కీలకమైన మార్పులకు నాంది పలుకుతాయని భావిస్తున్నాం

# విద్యుత్ భారమొద్దు

**మొదటిపేజీ తరువాయి**

ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు విద్యుత్ కొనుగోళ్ల ఖర్చు తగ్గింపుపై రూపొందించిన ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరించారు. వివిధ సంస్కరణల ద్వారా 2028-29 నాటికి యూనిట్‌పై రూ.1.32 భారాన్ని తగ్గించి, కొనుగోలు ధరను రూ.4.10కి తీసుకురాగలమని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, ధరను రూ.4కు తగ్గించేలా చూడాలని సూచించారు. సమర్థ నిర్వహణ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.339 కోట్లు ఆదా చేశామని అధికారులు తెలపగా, పొదుపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు.

ఇంధన రంగం గేమ్ ఛేంజర్"ఉమ్మడి రాష్ట్రంలోనే దేశంలో తొలిసారిగా ఎనర్జీ ఆడిటింగ్ వంటి సంస్కరణలు తెచ్చాం. ఇప్పుడు ప్రపంచం గ్రీన్ ఎనర్జీ వైపు చూస్తోంది. ఇంధన రంగం భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుంది. తక్కువ ఖర్చు, పర్యావరణ హిత విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం కాబట్టే గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చాయి," అని చంద్రబాబు అన్నారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలను ప్రజలకు, రైతులకు మరింత చేరువ చేయాలని సూచించారు. సోలార్ విద్యుత్‌లో దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలపాలని లక్ష్యంగా నిర్దేశించారు.

ఎనర్జీ యూనివర్సిటీ, ఇంక్యుబేషన్ ఫండ్

రాష్ట్రంలో ఇంధన రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఒక 'ఎనర్జీ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లకు ఆర్థిక చేయూతనిచ్చేలా 'ఇంక్యుబేషన్ ఫండ్' ఏర్పాటు చేయాలని సూచించారు. "మన విద్యుత్ సంస్థలు ఇతర రాష్ట్రాలకు కన్సల్టెన్సీ సేవలు అందించే స్థాయికి ఎదగాలి. ఇప్పటికే ట్రూ అప్ భారాన్ని ప్రజలపై వేయలేదు, పైగా 13 పైసల మేర ట్రూడౌన్ చేశాం. కొనుగోలు భారాన్ని కూడా తగ్గిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈసారి ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికలు అంత ఈజీ కాదా..

**- తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయా..!**

**- అమీ తుమీ తేల్చుకోనున్న ఇరు పార్టీల అభ్యర్థులు..**

**- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 50% పెరగనున్న అసెంబ్లీ, లోక్ సభ స్థానాలు..**



**ఏపీ బ్యూరో, మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** పునర్విభజన చట్టంలోని హామీల మేరకు అసెంబ్లీ స్థానాల పెంపు జరిగే అవకాశం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విశ్వసనీయ సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 175 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే కొత్తగా 50 శాతం స్థానాలు పెరిగే అవకాశముంది. అంటే 88 అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. వీటితో కలుపుకుంటే ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాల సంఖ్య 263కు చేరుకోనుంది. వీటిలో87 అసెంబ్లీ స్థానాలు మహిళలకు రిజర్వ్‌డ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరిగే అవకాశముందంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరిగే అవకాశముందని తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా లోక్‌సభ, రాజ్యసభ స్థానాల సంఖ్య పెరగడంతోపాటు ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుపై కూడా త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ముందే లీక్ చేసింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసినట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ బిల్లు పాసైతే ఏపీలో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ స్థానాల సంఖ్య 175 కాగా ఆ సంఖ్య 263కి పెరిగే అవకాశముంది.

### 50 శాతం పెరగనున్న అసెంబ్లీ స్థానాలు..

ఏపీలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 50శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోని ప్రస్తుత అసెంబ్లీ స్థానాల సంఖ్య కంటే 50 శాతం పెంచాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ స్థానాలతోపాటు పార్లమెంట్ స్థానాలను కూడా పెంచాలనే యోచనలో కేంద్రం ఉందని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సోమవారం సాయంత్రం ఎన్డీయే సమావేశంలో భాగస్వామ్య పక్షాలకు కేంద్రం సూచనప్రాయంగా తెలియజేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ల నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. కాంగ్రెసేతర విపక్షాలతోనూ విడిగా భేటీ నిర్వహించినట్లు కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నుంచి సమాచారం. త్వరలోనే కాంగ్రెస్ పార్టీతోనూ ఈ సీట్ల పెంపు అంశంపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### కొత్త స్థానాలతోనే 2029 ఎన్నికలు..

అయితే నియోజకవర్గాల సంఖ్య పెంపు కంటే ముందే మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ చట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది..

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

**రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్**



**గుత్తి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**గుత్తి పట్టణంలోని మంగళవారం రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ కార్యాలయం నందు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ఆర్డీటికి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ ఆర్డిటి సేవలు కొనసాగేలా శాశ్వత పరిష్కారం తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ కు అనంతపురం ప్రజల తరపున ధన్యవాదాలు. రాయలసీమలో అభాగ్యులకు అండగా సేవలందిస్తున్న ఆర్డీటీ ని కొనసాగించేందుకు చొరవ తీసుకున్న నారా లోకేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనంతపురం చరిత్రలో నిలిచిపోతారు, 1969 నుంచి లక్షలాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుంది,విద్య, వైద్యం, సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, క్రీడల్లో అందిస్తుంది. ఈ ట్రస్ట్ విశేషమైన సేవలు,పేదల జీవితాల్లో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి ద్వారా మార్పులు తీసుకురావాలన్న కూటమి ప్రభుత్వ అజెండా, ఆర్డీటీ లక్ష్యం కూడా ఒక్కటే.ఆర్డీటీ ని ఎఫ్ సీఆర్ ఏ రెన్యువల్ పొడగించకుండా కేంద్రం నిలిపివేస్తే వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసీల సంక్షేమం, దళితవాడల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదరిక నిర్మూలన లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఈ సంస్థకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలబడుతుంది,దశాబ్దాలుగా పేదల కోసం సేవలందిస్తున్న ఈ సంస్థ నేడు మళ్లీ తన కార్యకలాపాలను యధావిధిగా కొనసాగిస్తోందంటే అది కూటమి ప్రభుత్వం చొరవతోనే సాధ్యమైంది,

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కై ఒకరోజు నిరాహార దీక్ష.







**ఓబులవారిపల్లి మార్చి 24 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం రైల్వే కోడూరు లోని మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట మంగళవారం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఉపాధ్యాయుల పిఆర్సి, డి ఎ, మెమో 57 ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు తదితర ఆర్థిక అంశాల పై ఒక రోజు నిరాహార దీక్ష చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుటిఎఫ్ నాయకులు అశోక్ కుమార్ జిల్లా సెక్రటరీ పనింద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 11వ పిఆర్సి మరియు ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో తీవ్రంగా విఫలమవడం జరిగింది, ఈనేపద్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా కష్టాలు తీరుతాయని ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆశించడం జరిగినది ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైనా ఎంతవరకు ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కు ఎలాంటి చొరవ చూపలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అంతేగాకుండా 12వ పిఆర్సి 2023 జూలై నుంచి అమలు కావలసి ఉంది కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలైనా ఇంతవరకు 12వ పిఆర్సి కమిషన్ నియమించకపోవడం, ప్రభుత్వం ఆ ఊసే ఎత్తకపోవడం శోచనీయమన్నారు, ఉపాధ్యాయులకు డిఏ ఇవ్వకుండా వాయిదా వేస్తూ కాలం గడుపుతున్నారని రిటైర్ అయిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ సమస్యల పట్ల దృష్టి సారించి తగు నిర్ణయం తీసుకోవాలని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం లేని పక్షంలో మరో మారు రాష్ట్ర కార్యవర్గం పెద్ద ఉద్యమం చేయడానికి సిద్ధమవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల రాకెట్ తయారీ గుట్టురట్టు.. ఐదుగురు అరెస్ట్

## వారి వద్ద నుంచి పలు సామాగ్రి స్వాధీనం..

**ఏపీ బ్యూరో, మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి కోర్టుల్లో షూరిటీలుగా వినియోగిస్తున్న ముఠా గుట్టురట్టును పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇక వివరాల్లోకెళ్తే పులిచెర్ల ఎంపీడీవో రాజశేఖర్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న కేసు నమోదు చేశారు. డీఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో కల్లూరు సీఐ జయరామయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు దర్యాప్తు నిర్వహించారు. విచారణలో నిందితులు ఎంపీడీవో కార్యాలయం, చిన్నగొట్టిగల్లు పంచాయతీ కార్యదర్శి పేర్లతో నకిలీ సీలు తయారు చేసి, వాటితో నకిలీ సర్టిఫికెట్లు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడైంది. ఈ నకిలీ పత్రాలను ఉపయోగించి తిరుపతి, పాకాల, పీలేరు, పుంగనూరు, చిత్తూరు కోర్టుల్లో వివిధ కేసుల్లో సుమారు 200 మందికి పైగా నిందితులకు షూరిటీలను సమకూర్చినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి నకిలీ సీలు, ఇంక్‌ప్యాడ్లు, పెన్నులు, వాల్యుయేషన్ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టు చేసిన నిందితులు:**

ఎ1: డి. ఆంజనేయులు పులిచెర్ల మండల కేంద్రంలోని 106 రామిరెడ్డి గారిపల్లి గ్రామస్తుడిగా నిర్ధారించారు.

ఎ2: సి. రవి పులిచెర్ల మండల కేంద్రంలోని 106 రామిరెడ్డి గారిపల్లి గ్రామస్తుడిగా నిర్ధారించారు.



ఎ3: నీల వెంకటరమణ చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలోని జంగావాండ్లపల్లి గ్రామానికి చెందిన వాడిగా నిర్ధారించారు.ఎ4: పి. బ్రహ్మయ్య తిరుపతి లోని గాంధీపురం వాసిగా నిర్ధారించారు.ఎ5: బాలసుబ్రమణ్యం తిరుపతిలోని యాదవ కాలనీ కి చెందినవాడిగా పోలీసులు నిర్ధారించారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ ఆనందు, నాగరాజు, కానిస్టేబుల్స్ బావాజీ, మహేష్, వాసు, శ్రీనివాసులు విశేషంగా కృషి చేసినందుకు డీఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చండి :సిపిఐ డిమాండ్.

**ఓబులవారిపల్లి మార్చి 24 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం చిట్వేలి తాసిల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం కామ్రేడ్లు పేదవాడి సొంతింటి కల సాకారం కై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, చిట్వేలి సిపిఐ నాయకులు తిప్పన ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా

2024 ఎన్నికల సమయంలో కూటమి నాయకులు పేదవాడి సొంత ఇంటి కల పై ఇచ్చిన హామీ మేరకు పేదలకు నివేశన స్థలాలు అందజేయాలని సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు.

సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చిట్వేలు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట కామ్రేడ్లు నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం చిట్వేలి మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది,

పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలవేర్చుకోవాలని అన్నారు. పట్టణంలోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేసి ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని అన్నారు.







2024 ఎన్నికల సమయంలో ఇళ్ళు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇస్తామని, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి కూటమి నేతలు అధికారంలోకి వచ్చారని తెలిపారు. అధికారం చేపట్టి దాదాపు 2 సంవత్సరాలు గడుస్తున్నా సెంటు భూమి కూడా పంచకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు, వేలాది ఎకరాలు అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ పేదలను విస్మరించడం దుర్మార్గమని మండిపడ్డారు. సొంతంటి కలను సాకారం చేసుకునేందుకు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పేదలకు న్యాయం చేసే వరకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పోరాడుతునే ఉంటుందని కూటమి ప్రభుత్వాన్ని సిపిఐ హెచ్చరిస్తున్నామన్నారు, భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన పేదలకు సొంతింటి కల సాకారం కాకపోవడం శోచనియమన్నారు,నివాసం ఉండేందుకు నేటికి ఇళ్ల స్థలాల కోసం పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగటం విచారకరం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి జీవన స్థితిగతులు మార్చేందుకు చర్యలు తీసుకోవటంలో నానాటికి అన్ని ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు,. ఒకే ఇంటిలో నాలుగు ఐదు కుటుంబాలు కలిసి జీవనం సాగిస్తు పేదరికంలో సొంతిల్లు కట్టుకోలేక కొనడానికి డబ్బులు లేక అరాకురా జీవనం సాగిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నయని ఎద్దేవ చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం పేదలను కనికరించి పల్లెల్లో 3 సెంట్లు, పట్టణంలో 2 సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలాజీ నగర్ గ్రామ శాఖ కార్యదర్శి పోలే లక్ష్మీదేవి. గా.గంగయ్య. పోలీస్ శివమ్మ. పెంచలమ్మ. ఇంటి స్థలాలకు సంబంధించి పేదలు పాల్గొన్నారు.

# నేరస్థులకు శిక్షే లక్ష్యం..

**బాధితులకు న్యాయమే ధ్యేయం..- సాక్షులను సకాలంలో హాజరుపరచాలి..**

**- వారెంట్ల అమలులో జాప్యం వద్దు..-- నిందితుడికి శిక్ష పడినప్పుడే బాధితుడికి నిజమైన న్యాయం..**

**- కోర్టు మానిటరింగ్ సిస్టమ్ అప్లికేషన్‌పై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ.**

**- కోర్టు కానిస్టేబుళ్లు, మానిటరింగ్ సిబ్బందితో ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కీలక సమీక్ష..**





**ఏపీ బ్యూరో, మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చడంలో కోర్టు కానిస్టేబుళ్లు వారధిలా పనిచేయాలని, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా చూడటమే ప్రథమ కర్తవ్యమని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం చేశారు. మంగళవారం మదనపల్లిలోని జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో డీసీఆర్బీ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ సిబ్బందితో ఎస్పీ గారు సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే కోర్టు కానిస్టేబుళ్లు ప్రతి కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా హత్యలు, మహిళలు మరియు చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాలు (పోక్సో), మత్తు పదార్థాల రవాణా (ఎన్.డి.పి.ఎస్) వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కోర్టు ద్వారా కఠిన శిక్షలు పడేలా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. “నిందితుడికి శిక్ష పడినప్పుడే బాధితుడికి నిజమైన న్యాయం జరిగినట్టని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కోర్టు విచారణ సమయంలో సాక్షులు భయం లేకుండా వాంగ్మూలం ఇచ్చేలా వారికి రక్షణ కల్పించి, విచారణ సమయానికి వారిని తప్పనిసరిగా కోర్టులో హాజరుపరచాలని ఎస్పీ ఆదేశించారు. న్యాయస్థానాలు జారీ చేసే సమన్లు, బెయిలబుల్ మరియు నాన్ – బెయిలబుల్ వారెంట్లు అమలు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న వారెంట్లను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. దేశంలో నూతనంగా అమల్లోకి వచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల పట్ల ప్రతి కానిస్టేబుల్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త నిబంధనల ప్రకారం కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన అనంతరం సంబంధిత కేసులలో సీసీ నంబర్లను తీసుకునేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని, కేసు వివరాలను విధిగా సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కోర్టు మానిటరింగ్ సిస్టమ్ అప్లికేషన్ వినియోగంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కోర్టు కానిస్టేబుళ్లు తమ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిరంతరం వృత్తిపరమైన సత్సంబంధాలు కొనసాగిస్తూ, కేసుల పురోగతిని పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. విధుల పట్ల నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ ఏ. ఆదినారాయణ రెడ్డి, సీఎంఎస్ ఇన్‌స్పెక్టర్ కె. దస్తగిరి, పలువురు ఎస్ఐ లు, కోర్టు లైజనింగ్ అధికారులు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు..

# రూ.25 లక్షల దొంగతనం కేసులో శిక్షలు..

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ భాస్కరరావుకు ఎస్పీ అభినందనలు

## నేర సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులకు ప్రశంసలు లోక్ అదాలత్, రికవరీ కేసుల్లోనూ మెరుగైన పనితీరుకు గుర్తింపు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**




హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న బస్సులో రూ.25 లక్షల దొంగతనం జరిగిన కేసులో ముద్దాయిలకు శిక్షలు విధించడంలో కీలక పాత్ర పోషించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ భాస్కరరావును కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అభినందించారు.మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఈ అభినందనలు తెలిపారు. డోన్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి ఎస్. జ్యోతి మార్చి 10న ఈ కేసులో ఇద్దరు నిందితులకు రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే.2025 అక్టోబర్ 25న జరిగిన ఈ దొంగతనం ఘటనపై క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా, అక్టోబర్ 27న మహమ్మద్ షహీద్, సుహేబ్ అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం వారికి జైలు శిక్ష పడింది.ఈ కేసు దర్యాప్తులో భాగంగా పనిచేసిన అప్పటి వెల్దుర్తి సీఐ మధుసూదన్ రావు, ప్రస్తుత సీఐ యుగంధర్, క్రిష్ణగిరి ఎస్సై కృష్ణమూర్తిలను కూడా ఎస్పీ ప్రశంసించారు.అదేవిధంగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించినందుకు కర్నూల్ త్రీ టౌన్ సీఐ శేషయ్యను, ఒక దొంగతనం కేసులో రికవరీ సాధించినందుకు నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహను ప్రత్యేకంగా అభినందించారు.పోలీసులు నేర నియంత్రణలో మరింత సమర్ధవంతంగా పని చేయాలని ఎస్పీ సూచించారు.

# రోజా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు

## -టిడిపి పట్టణ కోశాధికారి విజయలక్ష్మి




**ఎమ్మిగనూరు, మార్చి, 24,(రిపబ్లిక్ న్యూస్ )**నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ జయనాగేశ్వర్ రెడ్డి కి ఆదేశాల మేరకు పట్టణ కమిటీ సూచన మేరకు పట్టణ కోశాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ ఆర్ కే రోజా నారా భువనేశ్వరి హెరిటేజ్ లో కూర్చొని పాలు వెతుకుతున్నారా అన్న వ్యాఖ్యలకు తీవ్రంగా మండిపడ్డారు. మా పార్టీని మా నాయకులను విమర్శించే స్థాయిని నీకు లేదని సొంత తమ్ముని పక్కనపెట్టి రెండుసార్లు నీకు టికెట్ ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టింది మా అధినేత చంద్రబాబు అని తెలుసుకుని మాట్లాడలని హితవు పలికారు. మహిళలను గౌరవించటం మీ పార్టీ పుట్టుకతోనే లేదని అని అందుకే తల్లీ చెల్లి నీ వీధి పాలు చేశారు అని ఆమె ఎద్దేవ చేశారు. నీ సొంత నియోజకవర్గంలో దళిత మహిళ భువనేశ్వరి దగ్గర మున్సిపల్ చైర్మన్ పదవి ఇప్పిస్తానని నలభైలక్షలు తీసుకున్నట్టు, పవిత్రమైన శ్రీవారి దర్శన టికెట్లను అమ్ముకొని, ఆడుదాం ఆంధ్ర అంటూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో కలిసి లెక్కలు బొక్కేసి విటన్నిటి పై ఆరోపణలు ఎదుర్కొంటున్న నీవు మా భువనమ్మపై నోటికి వచ్చినట్టు మాట్లాడతావా అంటూ ఆమె తీవ్రంగా హెచ్చరించారు. ఐదేళ్లలో ఎప్పుడు ఉగాది పండుగకు సతీ సమేతంగా శుభాకాంక్షలు చెప్పని జగనన్న ఈ సంవత్సరం ఎందుకు చెప్పినట్టు అని ఆమె ప్రశ్నించారు. ప్రదక్షిణలు చేయమంటే చేయనని భారతి విరమించుకోవడం హిందువుల సాంప్రదాయాలను ఇంకా ఎంతకాలం అవమానపరుస్తారో ఆర్కే రోజా దీనిపై స్పందించాలని ఆమె మండిపడ్డారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మిమ్మల్ని మీ పార్టీని ప్రజలు పాతాళంలో తొక్కుతారని ఆమె హెచ్చరించారు.

# కేతవరం సర్వేనెంబర్ 288/పి లో 40 హెక్టార్లు సిలికా శాండ్ క్వార్ట జైట్ మైను లీజులను రద్దు చేయాలి

## సిపిఎం పార్టీ డిమాండ్




**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 24,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**మంగళవారం రోజున కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కన్నమడకల సమీపంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న కేతవరం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి జి శ్రీధర్ పార్టీ సభ్యులు జి రంగస్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతవరం గ్రామ పొలిమేర సర్వేనెంబర్ 288/పి సిలికా శాండ్ క్వార్ట జైట్ మైను లీజులను గతంలో పొందారని ఇప్పుడు 40 హెక్టర్లకు పైగా సామర్థ్యాన్ని పెంచుకోవడం కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని ఇలాంటి మీటింగులు గతంలో అనేకసార్లు నిర్వహించారని అయితే కంపెనీ యాజమాన్యం ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయదని ఆవేదన వ్యక్తం చేశారు కంపెనీ యాజమాన్యం మాట్లాడుతూ కేతవరం కన్నడకల గ్రామాలకు ఉపాధి అవకాశాలు తాగునీరు స్కూల్లలో అభివృద్ధి రహదారుల ఇరువైపులా చెట్లు భూములలో పంటలు నాశనం కాకుండా చర్యలు చేపడతామని నమ్మబలికి ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా చేపట్టలేకపోయారని విమర్శించారు ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఆర్డీవో తాసిల్దార్ కేతవరం కన్నమడకల గ్రామాల ప్రజల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని మైను లీజులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కేతవరం కన్నమడకల గ్రామాల ప్రజలను ఐక్యపరిచి లీజులను రద్దు చేసేవరకు పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కనపడకల కేతవరం గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# క్షయ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 24 రిపబ్లిక్ న్యూస్**




క్షయ రహిత సమాజం కోసం కృషి చేద్దామని ఎంపీడీవో లీల మాధవి మండల వైద్యాధికారిని మోనాలు అన్నారు ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన చౌడేపల్లి లో మండల ఆరోగ్యశాఖ సచివాలయ అధికారులు కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి పై పరీక్షలు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ ఎంపీడీవో కార్యాలయం, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ,సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు రెండు సెంట్ల స్థలం ఇవ్వాలి - కర్నూలులో సిపిఐ భారీ ఆందోళన

## ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం,- టిడ్కో గృహాల పూర్తి డిమాండ్ - హామీలు నెరవేర్చకపోతే పోరాటం తీవ్రం చేస్తామని హెచ్చరిక









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పేద ప్రజలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.ఈ కార్యక్రమం సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కే. రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవుల శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన "సూపర్ సిక్స్" హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.పేదలకు రెండు సెంట్ల స్థలం కేటాయించడం, ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందించడం, టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వడం, బాడుగ ఇళ్లలో నివసిస్తున్న వారికి అద్దె ప్రభుత్వం చెల్లించడం, జి.ఓ. నెం. 23 సవరణ చేయడం వంటి డిమాండ్లు చేశారు. అలాగే గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని కోరారు.ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవో ఆందోళనకారుల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని వినతిపత్రం స్వీకరించారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రైతు సంఘాల ప్రతినిధులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా

# కర్నూలు మెడికల్ కాలేజీలో వ్యాసరచన, క్విజ్ పోటీలు

## విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యం -విజేతలకు బహుమతులు ప్రదానం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**



ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం2026ను పురస్కరించుకుని కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. "దేశాల ఆధ్వర్యంలో, ప్రజల శక్తితో క్షయాన్ని అంతం చేయవచ్చు" అనే థీమ్‌తో ఈ వేడుకలు సాగాయి.
ఈ సందర్భంగా కమ్యూనిటీ మెడిసిన్, పల్మనరీ మెడిసిన్ విభాగాలు మరియు డీటీడీసీ సంయుక్తంగా అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించగా మొత్తం 63 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అక్షయ పి ప్రథమ స్థానం, అలేఖ్య పి ద్వితీయ స్థానం, తేజశ్రీ తృతీయ స్థానం సాధించారు.
అలాగే పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం నిర్వహించిన క్విజ్ పోటీలో టీమ్ఎ ప్రథమ బహుమతిని గెలుచుకోగా, డా. సబీహా బృందం ద్వితీయ స్థానం సాధించింది.
ఇటీవల నిర్వహించిన ఈ పోటీల విజేతలకు ఈ రోజు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్స్ ఇండియా శుభప్రదలు విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, సమాజంలో అవగాహన పెంపొందించడంలో యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్, పల్మనరీ మెడిసిన్ విభాగాల అధ్యాపకులు డాక్టర్ అరుణ, డా. రేణుక, డా. వెంకటేశ్వర్లు, డా. పుష్పలత, డా. ప్రవీణ, డా. ప్రసన్న రాణి, డా. రవి నాయక్ తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో రాజీ పడవద్దు : ఎస్పీ విక్రాంత్ పాటిల్

## డ్రోన్ పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలకు ఆదేశాలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**












కర్నూలు జిల్లాలో నేర నియంత్రణలో ఎలాంటి రాజీ పడకుండా, నేర నివారణనే ప్రధాన లక్ష్యంగా తీసుకుని పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్న నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణను మరింత కట్టుదిట్టం చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, అత్యవసర కేసులను 7 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు.

**ప్రధాన ఆదేశాలు:**

డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి
రాత్రి గస్తీ, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలి
రౌడీ షీటర్లపై కఠిన నిఘా ఉంచాలి
మొబైల్ రికవరీ, రోడ్డు ప్రమాదాల నివారణపై చర్యలు తీసుకోవాలి
మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
మార్చి 28 నుంచి క్రికెట్ బెట్టింగ్‌పై ప్రత్యేక నిఘా
పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా పూర్తి చేయాలి

అదేవిధంగా, గత నెలలో వివిధ కేసుల్లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.
ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం

## అధికారులపై కమిషనర్ ఆగ్రహం



### రోడ్ల విస్తరణ పనుల్లో జాప్యం వద్దు కోర్టు కేసులు, జ&ఉ వేస్ట్‌పై ప్రత్యేక దృష్టి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**
విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం ఏ మాత్రం సహించబోమని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రహదారుల విస్తరణ పనుల్లో ఆశించిన పురోగతి లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.
మంగళవారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రహదారుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ పనుల్లో జాప్యం చోటుచేసుకోవడం సరికాదని హెచ్చరించారు. సంబంధిత సిబ్బందికి ఇతర పనుల నుంచి మినహాయింపులు ఇచ్చినా ఫలితాలు కనిపించకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.
కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు, అలాగే దామోదరం సంజీవయ్య కూడలి నుంచి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు రహదారుల విస్తరణకు సంబంధించిన టిడిఆర్‌ల జారీని వేగవంతం చేయాలని ఆదేశించారు.
ఇక న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కౌంటర్లు దాఖలు చేయడం, రిట్ పిటిషన్లపై చర్యలు తీసుకోవడం, కోర్టు తీర్పులను అమలు చేయడంలో ఆలస్యం లేకుండా పనిచేయాలని ఆదేశించారు.
సి & డి (కన్స్ట్రక్షన్ & డెమాలిషన్) వేస్ట్ మేనేజ్మెంట్‌ను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని, భవన కూల్చివేతదారులకు ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, గడువు అనంతరం అనధికార లేఔట్లపై తీసుకునే చర్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు మెడికల్ కాలేజీలో టీబీ-ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు

**క్షయ వ్యాధిపై అపోహలు తొలగించి ముందస్తు చికిత్సతోనే నిర్మూలన సాధ్యం - సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**
కర్నూలు మెడికల్ కాలేజీ న్యూ లెక్చర్ గ్యాలరీలో టీబీ-ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025 నాటికి దేశాన్ని క్షయ రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 'టీబీ-ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని



ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నాయని తెలిపారు. క్షయ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడం చాలా అవసరమని, వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే మరణాల రేటును గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ రోగులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు పౌష్టికాహారం కూడా అందిస్తున్నారని, ఈ సదుపాయాలను బాధితులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. భాస్కర్, జిల్లా కోఆర్డినేటర్ డా. జఫ్రుల్లా మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 30న సామూహిక గృహ ప్రవేశాలు
# ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

**ఆప్షన్3 ఇళ్లలో లోపాల సరిదిద్దడంపై దృష్టి -కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**
కర్నూలు జిల్లాలో ఈ నెల 30వ తేదీన అన్ని నియోజకవర్గాల్లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హౌసింగ్ అంశంపై మండల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి, ముఖ్యంగా రూఫ్ లెవెల్‌కి చేరుకున్న ఇళ్లను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు.
ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద మరిన్ని పని దినాలను కల్పించాలని సూచించారు.
ఆప్షన్3 కింద కాంట్రాక్టర్ల ద్వారా నిర్మించిన 2,522 ఇళ్లలో నిర్మాణ లోపాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. వీటిలో ఇప్పటివరకు 1,685 ఇళ్లలో లోపాలను సరిచేసినట్లు తెలిపారు. మిగిలిన ఇళ్లలో కూడా వెంటనే రెక్టిఫికేషన్ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ చిరంజీవి, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన శ్రీధర్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి

**-విచారణ కు వచ్చిన డిప్యూటీ డి ఈ ఒ తో వాగ్వాదం - దిగిన ఐక్య విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు**

**ఎమ్మిగనూరు, మార్చి, 24,(రిపబ్లిక్ న్యూస్ )**
ఎమ్మిగనూరు పట్టణం ఎస్ ఎన్ ఎస్ స్కూల్ లో కులం పేరుతో దూషించినటువంటి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి ని విధులు నుంచి తొలగించాలి అని ఐక్య విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు శేఖర్, ఆఫ్రిది, ఉదయ్, ఖదీర్, రఘు, రహిమాన్, ఖాజా ఆధ్వర్యంలో డిప్యూటీ డి ఈ ఒ రాజేంద్ర ప్రసాద్ గారికి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండగ సందర్భంగా స్కూల్ లో కొంతమంది ముస్లిం విద్యార్థులు తలకి టోపీ ధరించి వస్తున్నారు అలాంటి విద్యార్థులను అదే స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి తలకి ధరించినా టోపీ ని తొలగించాలి అని విద్యార్థులను కులం పేరు తో దుషిస్తూ, భూతులు తిడుతూ భయభ్రాంతులు గురిచేస్తున్నాడు. ఈ విషయం పై మత పెద్దలు వచ్చి ఉపాధ్యాయుడు ని మందలించడం జరిగింది. కానీ మరుసటి రోజే యాదవిధిగా విద్యార్థులను తలకి ధరించినా టోపీ ని తీయాలి అని పదే పదే ఒత్తిడి చేయడం తో విద్యార్థులు విద్యార్థి సంఘాల దృష్టి కి తీసుకొని రావడం తో ఆర్ పి



ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘము తరుపున పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయగా విద్య శాఖ కమీషనర్ గారు తీవ్రంగా స్పందించి మూడు రోజులలో విచారణ చేయాలి అని డి ఈ ఒ గారికి ఆదేశించగా వారు డిప్యూటీ డి ఈ ఒ గారికి విచారణ అధికారిగా నియమించడం తో వారు ఈరోజు విచారణకి రాగ విచారణలో భాగంగా స్కూల్లో చదువుతున్న తొమ్మిది, ఎనిమిది తరగతి ముస్లిమ్స్ విద్యార్థలు ను వేధిస్తున్న ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి పై లికిత పూర్వకంగా వినతిపత్రం రాసి ఇవ్వడం జరిగింది. అలాగే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ని



డిప్యూటీ డి ఈ ఒ గారికి అందచేసి సమగ్రమైన విచారణ చేసి ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి అని లేనిపక్షం లో విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారికి దృష్టి కి తీసుకెళ్తామని అని హేచ్చరించారు . అనంతరం డిప్యూటీ డి ఈ ఒ గారు విచారణ చేసి జిల్లా విద్య శాఖ అధికారులకు రిపోర్ట్ రాసి పంపిస్తాము అని అలాగే విద్యార్థులకు న్యాయం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నాయకులు బాబా,అసద్,సందీప్, ప్రదీప్, విష్ణు తదితరులు పాల్గున్నారు

## ఎఫ్ టి కే కిట్ ద్వారా నీటి నాణ్యత పరీక్ష పై శిక్షణ



**చిప్పగిరి, మార్చి ,24,( రిపబ్లిక్ న్యూస్)** స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు మంగళవారం ఎఫ్ టి కే కిట్ ద్వారా నీటి నాణ్యత పరీక్ష పై శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో అల్లా బకాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జున రెడ్డి శిక్షణ నిర్వహించారు, మాట్లాడుతూ ఎఫ్ టి కే కిట్ ద్వారా నీటి నాణ్యతను సులభంగా పరీక్షించవచ్చు అని, ఈ



కిట్టు ద్వారా 15 నిమిషాల్లో క్లోరైడ్ , హార్డ్ నెస్,పిహెచ్, ఐరన్, నైట్రేట్, ఫ్లోరైడ్, బ్యాక్టీరియా తక్షణమే తెలుసుకోవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సచివాలయ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సెక్రటరీలు సిసింద్రీ, సురేంద్ర, ప్రమీల, జయరాం నాయక్ ,హరిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు విజయ కుమారి, రాజశేఖర్, భారతి, శరణ బసప్ప, ఎమ్ ఎల్ హెచ్ పి గీత, తదితరులు పాల్గొన్నారు.

## ఇండో ఫిన్ ఎడ్యుకేషన్ కనెక్ట్ సమావేశంలో కాటసాని శివ నరసింహా రెడ్డి

**కల్లూరు ప్రతినిధి, మార్చి 24,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రెండు దేశాల విద్యా రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడానికి ఫిన్లాండ్ రాయబారి నివాసంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక Indo`Finn Education Connect ముఖ్య సమావేశానికి హాజరైన YSRCP యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహ రెడ్డి ఈ కార్యక్రమం, ఫిన్లాండ్ నాయకత్వం మరియు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల దిశగా, భారతదేశంలో ఆధునిక మరియు భవిష్యత్‌కు సిద్ధమైన విద్యా వ్యవస్థలను అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమావేశంలో ఫిన్లాండ్ రాయబారి ఙr. Kimmo Lähdevirta, Code School Finland వ్యవస్థాపకురాలు Kaisu Pallaskalio, అలాగే



దేశవ్యాప్తంగా 35కి పైగా ప్రముఖ పాఠశాలల ప్రధానులు మరియు విద్యా నిపుణులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా కాటసాని శివనరసింహ రెడ్డి ప్రముఖ వక్తలతో వేదిక పంచుకొని, గ్లోబల్ సహకారం ద్వారా భారత విద్యా వ్యవస్థను ఎలా మార్పు చేయాలనే అంశంపై చురుకుగా చర్చల్లో పాల్గొన్నారు. అలాగే, విద్యా సంస్థల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రీమతి ఆశ్విని పునీత్ రాజకుమార్ తో ప్రత్యేకంగా ఆలోచనలు పంచుకున్నారు. ఈ చర్చలు ఎంతో ఉపయోగకరంగా మరియు ప్రేరణాత్మకంగా నిలిచాయి. పాణ్యం నియోజకవర్గంలో అత్యుత్తమ, భవిష్యత్‌కు అనుగుణమైన పాఠశాలలను స్థాపించాలనే తన దృష్టిని కూడా యువనేత కాటసాని శివనరసింహ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రయత్నం ద్వారా ఆ ప్రాంతానికి గ్లోబల్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యం ఉంది. ఈ కార్యక్రమం సానుకూలంగా ముగిసింది. ఇది Indo`Finn సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, విద్యా రంగంలో కొత్త సహకార అవకాశాలకు దారితీసింది

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసిన ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు.





**నంద్యాల మార్చి 24,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**న్యూ ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆమె నివాసంలో మంగళవారం ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, రిటైర్డ్ ఐ జి లు, ఏ డి జి లు,, సి ఐ ఎస్ ఎఫ్ డి ఐ జీ స్థాయి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలు, ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిపాదనలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తెలియజేయడం జరిగింది. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, అవసరమైన విధాన మార్పుల కోసం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని వారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# తిరుపతిలో దారుణం.. ప్రభుత్వ ఉద్యోగిపై దాడి..

**తప్పుడు ఆరోపణలతో దారి మళ్లించే యత్నం..!**







**ఏపీ బ్యూరో, మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
తిరుపతిలో దారుణం చోటు చేసుకుంది. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి రక్షణ కరువైంది. తాజాగా ప్రభుత్వ ఉద్యోగి నాగరాజు యాదవ్ పై ఓ వ్యక్తి దాడి చేసి చితకబాదాడు. ప్రభుత్వ ఉద్యోగి పై చేయి చేసుకోవడం నేరం కావడంతో తప్పుడు ఆరోపణలతో దారి మళ్లించే యత్నం చేస్తున్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో షాకింగ్ ఘటన వెలుగులోకొచ్చింది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ సిబ్బందిపై దాడి జరిగిందంటే అది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు. వ్యవస్థపై దాడి గా అభివర్ణించారు. ఇక విషయానికొస్తే తిరుపతిలోని వార్డు నెంబర్ 25 (25/1 సెక్రటేరియట్ పరిధి)లో విధులు నిర్వహిస్తున్న అడ్మిన్ సెక్రటరీ నాగరాజు యాదవ్ ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయడానికి ప్రకాశం రోడ్‌లోని ఇంటి యజమాని వసంతకుమార్ వద్దకెళ్ళారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను చెల్లించమని అడగడంతో అక్కడ మొదలైంది. అంతటితో ఆగకుండా సదురు వ్యక్తి వసంత కుమార్ వాదిస్తూ "పన్ను కట్టనని" నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. అడ్మిన్ సెక్రటరీ నాగరాజు యాదవ్ స్పందిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని విద్యుత్, నీటి కనెక్షన్ తొలగింపు ఉంటుందని చెప్పగానే ఆగ్రహంతో ఊగిపోయిన వసంత కుమార్ ఒక్కసారిగా అడ్మిన్ సెక్రటరీ పై దౌర్జన్యానికి దిగి నానా దుర్భాషలాడుతూ దాడికి తెగబడ్డాడు. ఇష్టమొచ్చిన రీతిలో పిడిగుద్దులు గుద్దాడు. రక్తం కారేలా చావబాదాడు. ఈ ఘటనలో నాగరాజు కు తీవ్ర గాయాలు కావడంతో సహచర సెక్రటరీలు హుటాహుటిన =ఖ×గూ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. ఇది ఒక వ్యక్తిపై కోపం కాదు. ఇది చట్టంపై, బాధ్యతపై చేసిన దాడి అని ఈ దాడిని సహచర సెక్రటరీలు ఖండించారు. దాడికి తెగబడిన వసంత్ కుమార్ పై తీసుకోవాలని లేకుంటే విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.

**కేసును దాచిపెట్టే ప్రయత్నాలు..**
ఇక్కడే అసలు ప్రశ్నలు మొదలవుతున్నాయి. స్థానిక మాజీ కార్పొరేటర్ నరసింహ ఆచారి జోక్యం చేసుకుంటూ కార్పొరేటర్ బెదిరిస్తూ "ఇది పెద్దది చేయకుండా సర్దుకుందాం" అంటూ ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. ప్రస్తుత కార్పొరేటర్, కమిషనర్, డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారి శేతుమాధవ్ లతో ఫోన్‌లో చర్చలు జరిపి "క్షమాపణ చెప్పిస్తాం కేసు వద్దు" అని ఒత్తిడి చేస్తున్నట్టు సహచరులు ఆరోపిస్తున్నారు. పోలీసులపై కూడా ఒత్తిడి తెచ్చి కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం..తప్పుడు ఆరోపణలతో దారి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని సహచరులు వాదిస్తున్నారు. ఇంకా షాకింగ్ విషయం ఏమిటంటే..



దాడి చేసిన వ్యక్తి వసంత్ కుమార్ మరోలా మాట దాటుతూ "సెక్రటరీ మద్యం తాగి వచ్చాడని మమ్మల్ని దుర్భాషలాడి తమపై చేయి చేసుకున్నాడని ఫిర్యాదు చేశాడు. కానీ పోలీసుల బ్రీత్ అనాలైజర్ పరీక్షలు నిర్వహించారు. దాంట్లో జీరో ఆల్కహాల్ అని నిర్ధారణ అయింది.

**అంటే ఇది ముందుగానే ప్లాన్ చేసిన దారి మళ్లింపు ప్రయత్నమా..**
ఈ ఘటన చూస్తుంటే సెక్రటరీలలో ఆందోళన, భయం కలుగుతోందని ఇతర సెక్రటరీలు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. "విధులు నిర్వహిస్తే కొడతారా" అనే భయం పెరుగుతోందని మేము ఎలా ఉద్యోగం చేయాలని కొందరు సెక్రటరీలు వాదిస్తున్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులు సురక్షితంగా లేకపోతే ప్రజల సేవ ఎలా జరుగుతుంది..**
ప్రజల ప్రశ్నలు విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిని కొట్టినా కేసు ఉండదా అని ప్రశ్నిస్తూ ప్రభావశీలుల ఒత్తిడి ముందు చట్టం బలహీనమవుతుందాననే అనుమానం వ్యక్తమవుతోందని నిజాన్ని దాచిపెట్టడం కోసం వ్యవస్థే పని చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని తోటి సెక్రటరీలు ఆరోపిస్తున్నారు. **ప్రజల డిమాండ్..**దాడి చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసిన కేసులో నాన్-బెయిలబుల్ సెక్షన్లు పెట్టాలని ఒత్తిడి తెస్తున్న వారిపై కూడా విచారణ జరగాలని బాధితుడికి న్యాయం, రక్షణ కల్పించాలని ఇది ఒక వ్యక్తి విషయం కాదని ఇది ప్రభుత్వ వ్యవస్థ గౌరవం గురించి, విధి నిర్వహణ భద్రత గురించి, న్యాయం నిలబడుతుందా లేదా అన్న ప్రశ్న తోటి సెక్రటరీలో మొదలైంది. నేడు నాగరాజు యాదవ్ కు ఇలా జరిగింది. రేపు ఇంకెవరికి జరుగుతుందో. ఈ ఘటనను చిన్నది చేయడం కాదు. నిజం బయటకు రావడం, న్యాయం జరగడం అవసరమని సెక్రటరీలు కోరుతున్నారు..

# కలెక్టర్ నిధులతో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**
లారీ డ్రైవర్లకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు, నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో రూ. 2.40 లక్షల వ్యయంతో, గంటకు 1000 లీటర్ల సామర్థ్యం గల ఆధునిక ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జనవరి 31న లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు డ్రైవర్లు శుద్ధమైన తాగునీటి అవసరాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. వారి అవసరాన్ని ప్రాధాన్యంగా తీసుకుని తక్షణమే ఆర్ఓ ప్లాంట్ మంజూరు చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఈ ఆర్ఓ ప్లాంట్ ద్వారా లారీ, ఆటో డ్రైవర్లకు మాత్రమే కాకుండా సమీప ప్రాంత ప్రజలకు కూడా శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛమైన నీటి వినియోగం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రజల ఆరోగ్య రక్షణలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్లాంట్‌లో అధునాతన ఫిల్ట్రేషన్ సాంకేతికత, సమృద్ధిగా నిల్వ ట్యాంకులు, సురక్షిత పంపిణీ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్లాంట్ నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆర్ఓ ప్లాంట్ ప్రారంభంతో లారీ, ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని గౌరవించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ పెంపులో జిల్లాను ముందంజలో నిలపాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత వార్షిక లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా తదితర విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంకతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆదాయ వృద్ధి సాధించేందుకు ప్రతి శాఖ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖకు వార్షికంగా రూ.1200 కోట్ల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు రూ.1159 కోట్ల ఆదాయం సాధించడం జరిగిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 10 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. మైనింగ్ శాఖకు రూ.247 కోట్ల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు రూ.231 కోట్ల ఆదాయం సమీకరించారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖకు రూ.757.89 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.584.27 కోట్ల మేర ఆదాయం వసూలు చేసినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో మిగిలిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో రూ.15 వేలకుపైగా వేతనం పొందుతున్న ఉద్యోగుల నుండి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయడానికి అవసరమైన వివరాలను సేకరించి సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి (డీఈఓ) కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖకు రూ.201 కోట్ల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు రూ.183 కోట్ల ఆదాయం నమోదైందని తెలిపారు. రవాణా శాఖకు రూ.160.54 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటి వరకు రూ.117.33 కోట్ల ఆదాయం సమీకరించినట్లు చెప్పారు. అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేసి గత ఆర్థిక సంవత్సరాన్ని మించి లక్ష్యాలను అధిగమించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**జిల్లాలో విద్యుత్ ఉపకరణాల లభ్యతపై సమీక్ష**
జిల్లాలో గ్యాస్ కొరత లేదని పేర్కొంటూ ప్రత్యామ్నాయంగా వినియోగించే విద్యుత్ ఉపకరణాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని విద్యుత్ దుకాణాల్లో ప్రస్తుతం 12 ఇండక్షన్ స్టవ్లు, 47 మైక్రో ఓవెన్లు, 97 రైస్ కుక్కర్లు, 24 ఎలక్ట్రిక్ ఓవెన్ టోస్టర్లు నిల్వలో ఉన్నాయని తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని ఉపకరణాలను సరఫరా చేయడానికి వ్యాపారులు సిద్ధంగా ఉన్నారని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు వెల్లడించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు

**. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో. బనగానపల్లి దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ**

**. 20 మంది దివ్యాంగులకు 16 వేల రూపాయల విలువ చేసే నెలవారీ మందుల పంపిణీ**

**. పదిమంది దివ్యాంగులకు ఐఎంఏ హెల్త్ కార్డుల పంపిణీ -. దివ్యాంగుల సేవలు నిరంతరం కొనసాగుతాయి: డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో దివ్యాంగులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో జి.పి.వెంకటస్వామి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు గుత్తి శ్రీహరి సౌజన్యంతో బనగానపల్లె కు చెందిన దివ్యాంగురాలు బాల సుబ్బమ్మ కు మూడు చక్రాల సైకిల్ ని అందజేశారు.
నంద్యాలకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సుష్మ సౌజన్యంతో 20 మంది దివ్యాంగులకు నెలవారి మందులను పంపిణీ చేశారు. పదిమంది దివ్యాంగులకు ఐఎంఏ నంద్యాల హెల్త్ కార్డులను ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ అందజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ అవసరమైన దివ్యాంగులకు నెలవారి మందులు పంపిణీ, మూడు చక్రాల సైకిళ్లు,చక్రాల కుర్చీలు,వినికిడి యంత్రాలు,చంక కర్రలు వంటి ఉపకరణాలు అందజేసే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.
ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల కాలంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా ఐఎంఏ హెల్త్ కార్డులను దాదాపు నాలుగు వేల మందికి అందజేశామని. ఈ కార్డుల ద్వారా నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులలో ఉచిత ఓ.పి.డి సేవలు పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ హెల్త్ కార్డులు అవసరమైన వారు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం లో సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా పబ్బు తులసి కృష్ణ పద్మశాలియ ట్రస్ట్ తరపున దివ్యాంగులకు ఒక కుట్టు మిషన్ అందజేస్తున్న పబ్బు తులసి కృష్ణ ను, నెల రోజులు ఉచిత ఓ పి డి సేవలు అందించి ఇకపై ప్రతి గురువారం పేద వారందరికీ ఉచిత ఓపిడి సేవలు అందిస్తామని ప్రకటించిన ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ లను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, సభ్యులు రామయ్య, పబ్బు తులసి కృష్ణ, దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హాస్టల్ నిర్వాహకులు వారి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న.






**నంద్యాల మార్చి 24,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల పురపాలక సంఘం నందు మంగళవారం నాడు 20వ వార్డు లలిత నగర్ ప్రాంతంలో ఉన్న బ్యాంకు కోచింగ్ విద్యార్థుల హాస్టల్ నిర్వాహకులకు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న రామాలయం నందు ప్రత్యేకంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2025 26 కార్యక్రమంలో భాగంగా హాస్టల్ నిర్వాహకులు వారి హాస్టల్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకుని డస్ట్ బీన్స్ పెట్టుకొని వారి పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో చెత్తాచెదారాలను వేయడం జరుగుతుందని, వాటిని ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులతో గత ఐదు రోజులుగా శుభ్రం చేయడం జరిగినదని, మరియు తిరిగి మరల పునరావృతం కాకుండా వారి హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ప్రతి ఒక్కరూ తడి చెత్తకు పొడి చెత్తకు వేర్వేరు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా ఖాళీ స్థలాలను శుభ్రం చేయించుకొని విద్యార్థులకు ఆహారాన్ని అందించే విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ట్రేడ్ లైసెన్సులు, నీటి కొళాయిలు, పనులు ఆస్తి పనులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఇన్స్పెక్టర్లు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మార్చి 31 నాటికి విద్యుత్ స్తంభాల ఏర్పాటు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి





**నంద్యాల బ్యూరో, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**ఆర్డీఎస్ఎస్ పథకం కింద వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ స్తంభాల పనులను సంబంధిత శాఖలు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేసి, మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీఎస్ఎస్ పథకం అమలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైలం సబ్ డీఎఫ్ఓ బబితా కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా అందిస్తూ నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా విద్యుత్ ట్రిప్పులు తగ్గించి, లో వోల్టేజ్ సమస్యలను నివారిస్తూ స్థిరమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్ & బీ రహదారులకు సంబంధించిన 7 ప్రదేశాల్లో ఇరువైపుల విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అంతరాయాలు లేకుండా సంబంధిత శాఖలు, రెవెన్యూ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే పరిధిలోని 11 ప్రదేశాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సంబంధిత అధికారులు సంయుక్తంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ పరిధిలోని 4 ప్రదేశాల్లో పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో చర్చించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాటు చేసిన 15 విద్యుత్ స్తంభాల పనులను కూడా సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు. టోల్ గేట్ల పరిసరాల్లో అధిక సాంద్రతతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల వల్ల పంటల దిగుబడిపై ప్రభావం పడుతోందని రైతుల నుంచి పీజీఆర్ఎస్‌లో వినతులు వస్తున్న నేపథ్యంలో, ఆ సమస్యలను గమనించి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు.?

# ఎలక్టర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

### : జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**నెమ్మదిగా సాగుతున్న నియోజకవర్గాల్లో ప్రత్యేక చర్యలు**

**క్లెయిమ్స్, కరెక్షన్లు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 24)**
ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎలక్టర్ల మ్యాపింగ్ అంశంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని, వెంటనే వేగం పెంచాలని సూచించారు. సంబంధిత నియోజకవర్గాల తహసిల్దార్లు, బిఎల్ఓలతో సమావేశాలు నిర్వహించి మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకురావాలని ఆదేశించారు.ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలు మ్యాపింగ్ ప్రక్రియలో మంచి పురోగతి సాధించాయని, మిగిలిన ప్రాంతాలు కూడా అదే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా క్లెయిమ్స్ మరియు డెమోగ్రాఫిక్ కరెక్షన్‌కు సంబంధించిన అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల ఘాట్ రోడ్డులో స్పిరిట్ వాహనం బోల్తా

**- 6 గంటల పాటు నిలిచిపోయిన వాహనాల రాకపోకలు**


**- శ్రమించిన మహానంది శిరివెళ్ల పోలీసులు**

**మహానంది, మార్చి 24,( రిపబ్లిక్ న్యూస్):**





నంద్యాల - గిద్దలూరు నల్లమల ఘాటు రోడ్ లోని సర్వ నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఉన్న మలుపు వద్ద సోమవారం అర్ధరాత్రి స్పిరిట్ ట్యాంకర్ బోల్తా పడిన సంఘటనతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. అర్ధరాత్రి జరిగిన వాహన ప్రమాదం విషయం తెలుసుకున్న మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి, శిరివెళ్ల ఎస్ఐ మధుసూదన్ లతో పాటు మహానంది, శిరివెళ్ల పోలీస్ స్టేషన్ల సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి రోడ్డుకు అడ్డుగా పడిపోయిన వాహనాన్ని క్రేన్ల ద్వారా తప్పించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. సుమారు 6 గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు తక్షణమే స్పందించడంతో యధావిధిగా వాహన రాకపోకలు కొనసాగాయి.



# సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే

**మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**
రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్దం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నలనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే



ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్ట్రాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి.

లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.

# భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

## 27న కళ్యాణం, 28న పట్టాభిషేక మహోత్సవాలు

**భద్రాచలం, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**
భద్రగిరిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నిమగ్నమయ్యిందు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశించింది. గవర్నర్, సిఎంలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు అందచేశారు. 27న జరిగే సీతారాముల కల్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వంహించారు. ఈ వీసీకి భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన కార్యాచరణతో పని చేయాలన్నారు. ఇక నవమి రోజున 27న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రానున్నారని, అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయాభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం ఉంటుందని.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శిలాఫలం ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. ఇక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ ,



తదిత భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, వీవీఐపీలు, వీఐపీలతో పాటు రామయ్య దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.శిఇప3.తూణభద్రాచలంలో మిథిలా స్టేడియంలో జరుగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. 26న ఉదయం 9గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వీవీఐపీ, వీఐపీలకు బస చేసే అతిథి గృహాలకు నియమితులైన సెక్టారల్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా గొడవలకు దిగితే పోలీసు సహకారం తీసుకొని సర్దుబాటు చేయాలని, దేవుడి దగ్గర అందరూ సమానమే అన్నారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, డీఆర్‌డీవో విద్యాచందన, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో వైసిపికి 11 వ నంబర్ గది

## మార్చాలని స్పీకర్‌కు వినతి -12 నంబరు కేటాయిస్తూ ఆదేశాలు

**న్యూఢిల్లీ, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**
ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో గదుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, '11' అనే సంఖ్యకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధం ఈ ఘటనతో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. కొత్త పార్లమెంటు భవనంలో ఆయా పార్టీల బలాబలాలను చూసి స్పీకర్ కార్యాలయం గదులను కేటాయిస్తుంది. అయితే వైసీపీ ఎంపీలకు కేటాయించిన గది నంబర్ వారిని తీవ్ర కలవరానికి గురిచేసింది. స్పీకర్ కార్యాలయం మొదట వైసీపీకి మొదటి అంతస్తులో 11వ నంబర్ గదిని కేటాయించింది. ఈ నంబర్ చూడగానే వైసీపీ ఎంపీలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. సోషల్ మీడియాలో నెటిజన్లు వైసీపీని '11' అంటూ ఎద్దేవా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు పార్లమెంటులో కూడా అదే నంబర్ రావడం ఫ్యాన్ పార్టీ నేతలను విస్మయానికి గురిచేసింది. తమకు ఇచ్చిన గది నంబర్ మార్చాలని కోరుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలు హుటాహుటిన స్పీకర్‌ను కలిశారు. 11వ నంబర్



గదిని ఎందుకు వద్దంటున్నారని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ నంబర్ తమకు కలిసి రావడం లేదని, ఏపీలో తమ పార్టీ గెలిచిన సీట్ల సంఖ్య కూడా అదే కావడంతో అందరూ హేళన చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతలు వివరించారు. ఆ పార్టీ ఎంపీల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న స్పీకర్, వారికి 12వ నంబర్ గదిని కేటాయించారు. దీంతో వైసీపీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. రాజకీయాల్లో సంఖ్యాశాస్త్రం సెంటిమెంట్లకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో ఈ ఘటన నిరూపిస్తోంది. ఒకప్పుడు 151 సీట్లతో రికార్డు సృష్టించిన పార్టీ, ఇప్పుడు '11' అనే అంకెను చూసి భయపడటం రాజకీయ విచిత్రమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి పార్లమెంటు మొదటి అంతస్తులో 9వ నంబర్ గదిని కేటాయించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోండటంతో, ప్రధానమైన గదుల్లో ఒకటి వారికి దక్కింది.

# అమరావతిలో వరుస అగ్నిప్రమాదాలు

## కుట్రకోణంపై దర్యాప్తు: హోంమంత్రి

**అమరావతి, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**
రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ



ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. ÷రిళిమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ప్రమాదంపై పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని మంత్రి అనిత వివరించారు.

# నగరంలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు

## బంకుల వద్ద బారులు తీరవద్దు -సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు: కమిషనర్

**హైదరాబాద్, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**
:హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ



చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బంక్‌ల వద్ద బారులు తీరవద్దని సూచించారు. సోషల్ మీడియా పుకార్లు నమ్మవద్దన్నారు.

# ఎపిలో ఉగ్రలింకుల కలకలం

## విజయవాడలో ముగ్గురు యువకుల అరెస్ట్

**విజయవాడ, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):**):ఏపీలో ఉగ్రలింకులు కలకలం రేపాయి. ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలున్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో పాటు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసి రహస్యంగా విచారిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు నిరంతర నిఘా పెట్టారు. ఇందులో భాగంగా సోషల్‌మీడియా కార్యకలాపాలపైనా దృష్టిసారించారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ పోలీసులు.. వారి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, విదేశాల్లో ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినట్లుగా ముగ్గురు యువకులు ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిని రహస్యప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఉగ్రవాదం వైపు ఎవరు ప్రేరేపిస్తున్నారు? వీరికి సోషల్‌మీడియా లింకులు ఎలా వస్తున్నాయన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విజయవాడ టెర్రర్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్ర కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న ముగ్గురు యువకులకు హైదరాబాద్‌కు చెందిన మహిళతో సంబంధాలు ఉన్నట్లుగా సమాచారం. ఆ మహిళే కీలక సూత్రధారి అని పోలీసులు భావిస్తున్నారు. విజయవాడలో ముగ్గురు అనుమానితుల్ని అరెస్టు చేసిన వెంటనే.. ఆమె పరారవ్వడం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది.

# గ్రామీణ సేవకు ఆర్డీటీ అంకితం




**రిపబ్లిక్ ప్రతినిధి, మార్చి 24, ఉమ్మడి అనంతపురం జిల్లా**

## ▸అభివృద్ధిలో ఫెర్రర్ ఆశా కిరణం
## ▸వెలుగునిచ్చే మార్గదర్శిలో అభివర్ణం
## ▸బడుగు వర్గాలపై చిగురించిన ఆశయం
## ▸బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ లక్షలాది కుటుంబాలకు ఆసరాగా నిలిచిన ఓ మహోన్నతమైన వ్యక్తి. రాయలసీమ ప్రాంతాలలో దళిత, గిరిజన హృదయాల్లో ఆశాజ్యోతిగా చిరస్థాయిగా నిలిచిపోయిన అనంత ఆశా కిరణం. అభివృద్ధి నినాదంతో దేశం కానీ దేశం నుంచి అనంతపురం జిల్లా రాయలసీమకు వచ్చి ఈ ప్రాంత ప్రజలతో మమేకమై జీవించినటువంటి కర్షకుడు. ఫెర్రర్ అభివృద్ధి దిశగా బీడు భూముల్లో సిరులు పండించేందుకు కృషిచేసినటువంటి గొప్ప వ్యక్తి . అంతర్జాతీయ టెన్నిస్ స్టార్ రఫ నాదల్ ఆర్డిటి భాగస్వామ్యంతో అనంతపురంలో టెన్నిస్ అకాడమీ ప్రారంభించారు. క్రీడలు, విద్య, వైద్యం,
మహిళలు, వికలాంగులు, కరువు రైతులు, పేదలకు ఇల్లు ఇలా అనేక రంగాల్లో ఫాదర్ ఫెర్రర్ అనంత గ్రామీణ జీవితంలోకి చొచ్చుకుపోయారు. ఫెర్రర్ 1920 ఏప్రిల్ 9న స్పెయిన్ లో జన్మించారు. 1952లో ఇండియా వచ్చిన నాయన మహారాష్ట్రలోని మన్మాడ్ ప్రాంతంలో పేద ప్రజలతో కలిసి పని చేయాలని ఆయన భావించి అక్కడ రైతు సంఘాలను ఏర్పాటు చేసి అందరికీ అవసరమయ్యే వనరులను పేదలకు ఉచితంగా అందించారు. దీంతో ఆయన వైపు వేలాదిమంది ప్రజలు ఆకర్షితులయ్యారు. 1952లో ఇండియాకు వచ్చిన ఫెర్రర్ 2009లో అనంతపురంలో మరణించారు.

### ఆహార పథకం ద్వారా బీడు భూములు సస్యశ్యామలం

1969 లో అనంతపురంలో ప్రారంభమైన ఆర్డిటి 2019లో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. 1970,75 సంవత్సరాలలో కరువు, పేదరికం ఎక్కువగా ఉండేది. అందుకోసం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జిల్లావ్యాప్తంగా ఎనిమిదివేల బావులను తవ్వించి, తవ్విన వారికి ఉచితంగా అన్నం పెట్టారు. అనంతపురంతో పాటు నాగర్ కర్నూల్, నల్గొండ, భూపాలపల్లి, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, విజయవాడలో ఆర్డిటి పనిచేస్తోంది. అనంతపురంలో మొట్టమొదటి కార్యక్రమం బావులు తవ్వి, బీడు భూములను సాగులోకి తీసుకురావడం జరిగింది. ఆ సమయంలోనే పనికి ఆహార పథకం ద్వారా బీడు భూములను సాగులోకి తీసుకొచ్చి సస్యశ్యామలం చేయడం జరిగింది.

### వడ్డీ లేని రుణంతో రూ. 5వేలకే ఇళ్లు కట్టించిన ఆర్డిటి


ఇండియా ఫర్ ఇండియా ... స్పందించు సాయమందించు అనే నినాదంతో ఎన్నో ఏళ్లుగా ... ప్రజలు హుండీల ద్వారా కొన్ని కోట్ల రూపాయలను పోగు చేశారు. పోగుచేసిన వారంతా కూలీలు, వికలాంగులు, సన్న కారు రైతులు. వీరులో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలే అధికంగా ఉన్నారు. ఇండియా ఫర్ ఇండియా కార్యక్రమంలో 1700 మందికి పైగా ఉచితంగా చదువుతున్నారు. మహిళా సాధికారత, సమానత్వం ఆర్డిటి లక్ష్యం. అందుకోసం మహిళా సంఘాలను ఏర్పాటు చేసింది. వీటిలో 90 వేలకు పైగా సభ్యులు ఉన్నారు. వీరికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్డిటి జీవితంలో స్థిరపరిచింది. గ్రామీణ దళిత, గిరిజన, బిసి ఇతర వర్గాల్లోని మహిళల పేరిట దాదాపు 80 వేలకు

VicenteFerrer
Rural Development Trust

పైబడి రూ. 5వేల రూపాయలకే ఇళ్లను కట్టించి వడ్డీ లేని రుణం ఇచ్చింది. పేద బడుగు బలహీన వర్గాల మెరుగైన జీవితం కోసం ఆడిటి పనిచేస్తోంది.

### ఆటల ద్వారా కుల వివక్షతను దూరం చేసే దిశగా ...

వికలాంగ సంఘాల ద్వారా 30 వేలకు పైగా వికలాంగులను ఆర్డిటి ఒక్కటి చేసింది. వీరికి సొంత ఇల్లు జీవనోపాధి కల్పించి జీవితంలో స్థిరపడేలా చేసింది. వీరి అభిరుచికి తగ్గట్టుగా వృత్తి విద్య కోర్సులను నేర్పించి వడ్డీ లేని రుణాలను ఇచ్చి ప్రోత్సహించింది. గ్రామాలలోని వందల ఆర్డిటి స్కూళ్లలో ఎన్నో వందలాది దళిత, గిరిజన పేదలను ఐఐటి,ఎయిమ్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉచితంగా ఆర్డిటి చదివిస్తోంది. విద్యతోపాటు క్రీడలపై దృష్టి పెట్టిన ఆర్డిటి గ్రామస్థాయిలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ లను ఇచ్చి ప్రోత్సహిస్తోంది. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ తో పాటు ఉచితంగా విద్య , నాణ్యమైన ఆహారం అందిస్తోంది. ఆర్డిటి స్పోర్ట్స్ అకాడమీలో క్రికెట్, టెన్నిస్, హాకీ, ఫుట్ బాల్, కబడ్డీ, ఖోఖో, జూడోలో శిక్షణ ఇస్తున్నారు. 2002 లో ప్రారంభమైన ఆర్డిటి క్రీడా గ్రామంలో రంజీ క్రికెట్ మ్యాచ్ లు కూడా జరుగుతున్నాయి. ఆటల ద్వారా స్త్రీ సమానత్వం సాధించాలని, కుల వివక్షతను దూరం చేయొచ్చని ఆర్డిటి చెబుతోంది. అంతర్జాతీయ టెన్నిస్ స్టార్ రఫా నాదల్ ఆర్డిటితో కలిసి పని చేస్తున్నారు. రఫా నాదల్ ఫౌండేషన్ ఆర్డిటి భాగస్వామ్యంతో అనంతపురంలో ఒక టెన్నిస్ అకాడమీ నిర్వహిస్తున్నారు.
2010 లో ఈ అకాడమీని ప్రారంభించారు. రఫా నాదల్ ఫౌండేషన్ ఆర్డిటి భాగస్వామ్యంలో గ్రామీణ పిల్లలకు ఉచితంగా విద్య, పౌష్టిక ఆహారం అందిస్తూ టెన్నిస్ లో శిక్షణ ఇస్తున్నారు. బుద్యమాంద్యం వికలాంగ పిల్లలను కూడా ఉచితంగా చదివిస్తూ.. వారికి కూడా క్రీడల్లో ఆర్డిటి శిక్షణ ఇస్తోంది. అనంతపురంలో వీరి కోసం ప్రత్యేకంగా దాదాపు 12 కు పైబడి స్పెషల్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో 1200 మందికి పైగా చదువుతున్నారు. డబ్బులు ఉన్నోళ్లే ఆడే క్రీడలను ప్రస్తుతం ఆర్డిటిలో ఎవరైనా ఆడొచ్చు అని నిరూపించిన ఘనత ఒక్క ఆర్డిటికే చెందుతుంది. కోవిడ్ 19 సమయంలో ఆర్డిటి మెరుగైన సేవలు పేద ప్రజలకు అందించి కొన్ని లక్షల కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచింది. లాక్ డౌన్ లో వలస కూలీలు, పేద ప్రజలకు మూడు లక్షల 97 వేల పైచిలుకు భోజనాలను పంపిణీ చేసింది. ఆహార తయారీకి అవసరమైన సరుకులను
70 శాతం రైతులు, సాధారణ ప్రజలు అందించారన్న విషయం అందరికీ తెలిసిందే. ఇలా అనేక కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంలో ఆర్డిటి పాలుపంచుకుంది. అలా నిరుపేద కుటుంబాలలో ఆర్డిటి వెలుగులను నింపింది. అలాంటి ఆర్డీటీకి ఎఫ్ సి ఆర్ ఏ నిధులు కేంద్ర ప్రభుత్వం ఆపేయడంతో ఆర్డిటి సేవలు నిలిచిపోయాయి. తిరిగి 2026 మార్చి 24 న (మంగళవారం) ఎఫ్ సి ఆర్ ఏ నిధులు విడుదల కావడంతో బడుగు బలహీన కుటుంబాలలో ఈ తీపి కబురు వెలుగులునింపిందని చెప్పవచ్చు.



### ఆర్ డి టి సేవలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




ఆంధ్రప్రదేశ్‌లో పేదల జీవనోన్నతికి దశాబ్దాలుగా కృషి చేస్తున్నరూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ)కి ఉపశమనం లభించింది. విదేశీ నిధుల స్వీకరణలో ఎదురైన అడ్డంకులు తొలగడంతో, సంస్థ సేవలకు మళ్లీ ఊపిరి వచ్చింది. గతంలో ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటరీ యాక్ట్ (ఎఫ్‌సీఆర్‌ఏ) నిబంధనల కారణంగా ఆర్డీటీకి విదేశీ నిధుల రాక నిలిచిపోయింది. దీని వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేలాది గ్రామాల్లో పేదలకు అందిస్తున్న ఆరోగ్యం, విద్య, జీవనోపాధి వంటి సేవలకు ఆటంకం ఏర్పడింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంస్థపై ఆధారపడుతున్న పేద ప్రజలకు వీటి వల్ల చాలా నష్టం కలిగించింది. ఈ నేపథ్యంలో సమస్య తీవ్రతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యేక చొరవ తీసుకుని అంశాన్ని పరిశీలించారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ముందుకు వచ్చింది. ఫలితంగా, ఆర్డీటీకి మళ్లీ ఎఫ్‌సీఆర్‌ఏ కింద విదేశీ నిధులు స్వీకరించేందుకు అనుమతి లభించింది.



దీంతో సంస్థ కార్యకలాపాలు పునరుద్ధ రించబడటమే కాకుండా, మరింత విస్తృతంగా సేవలు అందించే అవకాశం ఏర్పడింది. ఈ నిర్ణయం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరనుంది. గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆర్డీటీ చేస్తున్న సేవలు మరింత బలపడనున్నాయి.
రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలను పరిగణనలోకి తీసుకుని సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి, అలాగే ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన నాయకత్వానికి పలు వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామం గ్రామీణ ప్రాంతాల్లో మళ్ళీ ఆశలు చిగురించేలా చేసింది.











printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com